ప్రజాశక్తి
గురువారం 25 మే 2023 5 విజయనగరం

ప్లాస్టిక్ వ్యర్థాలపై క్లీనింగ్ డ్రైవ్

ప్రజాశక్తి-విజయనగరం

నగరంలోని వి.టి.అగ్రహారం పారిశ్రామికవాడలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్లాస్టిక్ వ్యర్థాల ఏరివేత కార్యక్రమం నిర్వహించారు. మిషన్ లైఫ్‌లో భాగంగా పారిశ్రామిక సంఘాలు, మున్సిపల్ కార్పొరేషన్, ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ, పరిశ్రమల యాజమాన్యాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా పర్యావరణహిత జీవనశైలిని అనుసరిస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. కాలుష్య నియంత్రణ మండలి పర్యావరణ ఇంజనీర్ టి.సుదర్శనం, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సి.యతిరాజులు, ఐలా అసిస్టెంట్ జోనల్ మేనేజర్ బి.రామకృష్ణ, పారిశ్రామిక వాడ పరిశ్రమల సంఘం అధ్యక్షుడు ఎం.రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు. పర్యావరణహితమైన జీవనశైలిని అనుసరించడం ద్వారా పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఇఇ సుదర్శనం పేర్కొన్నారు.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమల్లో విజయనగరం జిల్లా సరికొత్త రికార్డును సృష్టించింది. పనిదినాల కల్పనలో దేశంలోనే మన జిల్లా నెంబరు 1గా నిలిచింది. పనిదినాల కల్పనకు సంబంధించి ఏప్రిల్, మే నెలలకు కలిపి 90లక్షల 3వేల పనిదినాలను కల్పించాల్సి ఉండగా, మే 23 నాటికి 73లక్షల 28వేల పనిదినాలను కల్పించడం ద్వారా, ఇచ్చిన లక్ష్యంలో 81.40 శాతం సాధించి దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. గ్రామీణ ఉపాధిహామీ అమల్లో మన రాష్ట్రం ఇప్పటికే దేశంలోనే మొదటి స్థానంలో కొనసాగుతుండగా, రాష్ట్రంలోని విజయనగరం, శ్రీకాకుళం, ప్రకాశం జిల్లాలు దేశంలోనే వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచాయి. నాల్గవ స్థానంలో రాజస్థాన్‌లోని బన్‌స్వారా జిల్లా, ఐదో స్థానంలో పార్వతీపురం మన్యం జిల్లాలు నిలిచాయి.

ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

ఉపాధి కల్పనలో 1 విజయనగరం

జిల్లా సరికొత్త రికార్డు • రోజుకు రెండున్నర లక్షలమందికి పని

కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ

జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి నిరంతర పర్యవేక్షణ కారణంగా, ఉపాధి పని దినాల కల్పనలో విజయనగరం జిల్లా దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. ఆమె స్వయంగా గ్రామాల్లో పర్యటిస్తూ, ఉపాధి పనులను తనిఖీ చేస్తున్నారు. శాఖాపరంగా కూడా నిత్యం పర్యవేక్షిస్తూ, లక్ష్యాల సాధన కోసం ఉపాధి హామీ అధికారులను, సిబ్బందిని పరుగులు పెట్టిస్తుండటంతో మన జిల్లా ఈ అరుదైన మైలురాయిని అందుకుంది. ఈ ఘనత సాధించినందుకు వేతన దారులను, ఉపాధిహామీ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

ప్రజాశక్తి-విజయనగరం

ఉపాధిహామీ చట్టం 2005లో ప్రారంభమైనప్పటినుంచీ అమలులో విజయనగరం జిల్లా ముందంజలో ఉంటోంది. జిల్లాలో వలసల నివారణకు, అభివృద్ధి కార్యక్రమాలకు ఈ పథకం ఆలంబనగా నిలిచింది. ప్రస్తుతం రోజుకు సుమారు రెండున్నర లక్షలమందికి పని కల్పిస్తున్నారు.

జిల్లాలో సుమారు 3,82,000 జాబ్‌కార్డులు ఉన్నాయి. వీటిలో 6,07,000 మంది వేతనదారులు నమోదై ఉన్నారు. ఎస్‌సిల జాబ్ కార్డులు 44,301, ఎస్‌టిల జాబ్ కార్డులు 9,937 ఉండగా, ఎస్‌సి, ఎస్‌టిలకు పని దినాల కల్పనలో కూడా విజయనగరం జిల్లా కొత్త రికార్డును సృష్టించింది. ఎస్‌సి జాబ్‌కార్డుదారుల్లో 31,724 కుటుంబాలు (71.61శాతం), ఎస్‌టి కుటుంబాలు 6,784 (68.2శాతం) పని కల్పించి, ఉపాధి పనుల్లో వీరి భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచడం ద్వారా మన జిల్లా అగ్రస్థానాన్ని సాధించింది. గతంలో ఉపాధి పనులకు వచ్చే ఎస్‌సి, ఎస్‌టిల సంఖ్య 20శాతం కూడా ఉండేదికాదు. వీరిలో చాలామంది పనులకోసం ఇతర ప్రాంతాలకు వలస పోవడం, భవన నిర్మాణం, ఇతరత్రా పనుల్లో పాల్గొనడం జరిగేది. ఇటీవల ఉపాధి పనులకు వచ్చే ఎస్‌సి, ఎస్‌టిల సంఖ్య ఇటీవల కాలంలో భారీగా పెరిగింది. ఒబిసిలకు సంబంధించి 3,27,104 జాబ్ కార్డులు ఉండగా, సుమారుగా 2,42,720 కుటుంబాలు ఉపాధి పనులకు హాజరవుతున్నాయి.

ఎన్ఎంఎంఎస్‌లో శతశాతం మస్తర్ల నమోదు

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మొబైల్ మోనటరింగ్ సిస్టమ్) యాప్ లో వేతనదారులకు శతశాతం మస్తర్లను నమోదు చేయడం ద్వారా, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. జిల్లాలో సగటున 73.75 శాతం వేతనదారులు ఉపాధి పనుల్లో పాల్గొంటున్నారు. ప్రస్తుతం జాబ్‌కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికీ 100 రోజులపాటు పని కల్పిస్తున్నారు. ఆర్ఒఎఫ్ఆర్ పట్టాలు కలిగిన ఎస్‌టి కుటుంబాలకు మాత్రం 150 రోజులవరకు పని కల్పిస్తున్నారు. జిల్లాలో రెండుపూటలా పనులు చేయడం ద్వారా, సగటు వేతనం రూ.244 కుపెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ.172.2 కోట్ల విలువైన ఉపాధి పనులు జరగ్గా, ఇప్పటివరకు రూ.170 కోట్లను వేతనదారులకు చెల్లించడం జరిగింది.

వేతనదారులకు, సిబ్బందికి అభినందనలు

పనిదినాల కల్పనలో దేశంలోనే మన జిల్లా మొదటి స్థానం సాధించడం పట్ల చాలా ఆనందంగా ఉంది. ఇందుకు డ్వామా సిబ్బందికి, వేతనదారులు కూడా అభినందనలు. జిల్లా కలెక్టర్ మార్గనిర్దేశం, ప్రజాప్రతినిధులు తోడ్పాటు, డ్వామా సిబ్బంది కృషితో బాటు, ఉపాధి పనులపట్ల వేతనదారుల్లో ఉన్న నమ్మకం కూడా దీనికి కారణంగా భావిస్తున్నాను. ఇదే స్ఫూర్తితో మరిన్నిలక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని కోరుతున్నాను.

- ఉమా పరమేశ్వరి, డ్వామా పీడీ

సచివాలయం వద్ద కూలీలను విచారిస్తున్న ఉపాధి హామీ సిబ్బంది

డబ్బులిస్తేనే జాబ్‌కార్డు

ప్రజాశక్తి -బొబ్బిలిరూరల్

వలసలను నివారించాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఉపాధిహామీ అమలులో అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. జాబ్‌కార్డులు ఇచ్చేందుకు సిబ్బంది డబ్బులు వసూలు చేయడంతో కూలీలు ఇబ్బంది పడుతున్నారు. మండలంలోని దిబ్బగుడ్డి వలస గ్రామంలో కూలీల నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి అక్రమ వసూళ్ల కు పాల్పడు తున్నారని సైనిక ఉద్యోగి రమేష్ ఉపాధి హామీ అధికారులకు, గ్రామ సర్పంచ్ కు, ఎంపిటిసికి ఫిర్యాదు చేశారు. దీంతో బుధవారం సిబ్బంది దర్యాప్తు నిర్వహించగా పలు విషయాలు బయటపడ్డాయి. ముందుగా అధికారులు పని జరిగే చెరువు వద్ద దర్యాప్తు నిర్వహించగా ఫీల్డ్ అసిస్టెంట్ దగ్గర భయం తో కూలీలు వివరాలు చెప్పేందుకు నిరాకరించారు. తరువాత సచివాల యం వద్ద దర్యాప్తు చేపట్టడంతో కూలీలంతా అక్కడికి చేరుకొని ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమ వసూళ్ల పై అధికారుల వద్ద, ప్రజాప్రతినిధుల వద్ద నోరు విప్పారు. మేట్లుద్వారా ఫీల్డు అసిస్టెంట్ డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవిని వరణ కోరగా ముగ్గురు వ్యక్తులు రూ.150 చొప్పున మేటుకు ఇచ్చారని, అవి పనిముట్లు కోసం వసూలు చేసినట్లు తెలిపారు. గ్రామంలో లేని వారి పేరున, పనులకు రాని వారి పేరున మస్తర్లు వేస్తున్నట్లు కూలీలు తెలిపారు. ఫిర్యాదుపై దర్యాప్తు కు వచ్చిన ఉపాధి హామీ అధికారులు కూలీల వద్ద నుండి స్టేట్ మెట్లు రికార్డ్ చేయకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. దర్యాప్తులో ఎపిఒ జనార్దనారావు, ఇసి శ్రీకాంత్, సర్పంచ్ సిహెచ్ రామారావు, ఎంపిటిసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కో కూలీ నుండి వారానికి రూ. 50 వసూలు

ఒక్కో కూలీ నుంచి వారానికి రూ 50 వసూలు చేస్తున్నారు. నేను కూడా ఆ మొత్తం చెల్లించాను.

చింతాడ సత్యన్నారాయణ, ఉపాధి కూలీ

జాబ్‌కార్డు కావాలంటే రూ.500 ఇవ్వాల్సిందే..

జాబ్ కార్డు కావాలంటే రూ 500 వసూలు చేస్తున్నారు. ఈ డబ్బులు పై అధికారులకు కూడా ఇవ్వాల్సి ఉందని చెబుతున్నారు.

శంబంగి కృష్ణ, ఉపాధి కూలీ



చెక్కును అందజేస్తున్న జెడ్‌పి చైర్మన్ శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి

విద్యా దీవెన నిధులు మంజూరు

- **41,616 మంది విద్యార్థులకు రూ.31.72 కోట్ల లబ్ధి**
- **జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు**

ప్రజాశక్తి-విజయనగరం

కళాశాలల్లో చదువుతున్న ప్రతి అర్హత ఉన్న విద్యార్థికి పూర్తి ఫీజును ప్రభుత్వమే భరించే జగనన్న విద్యా దీవెన పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నుండి బటన్ నొక్కి విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా లైవ్ టెలికాస్ట్ చేయగా విజయనగరం నుండి జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ అవనాపు భావన పాల్గొని వీక్షించారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిడి రత్నం, మైనారిటీ సంక్షేమ అధికారి లావణ్య, విద్యార్థులు, తల్లులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ మీడియా తో మాట్లాడుతూ జిల్లాలో 41,616 మంది విద్యార్థులకు 31కోట్ల 72లక్షల 67వేల 500 రూపాయలను విద్యార్థుల ఖాతాలలో ముఖ్యమంత్రి జమ చేసారని తెలిపారు. పేదలకు ఉచిత విద్యను అందజేసి ప్రతి పేద విద్యార్థి పెద్ద చదువులు చదువుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి ఉన్నారని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఆశీస్సులను ఎల్లప్పుడూ ముఖ్యమంత్రికి అందించాలని ఈ సందర్భంగా కోరారు.

హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు

10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం

వచ్చే విద్యా సంవత్సరానికి(2023-24) హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో మూడేళ్ల డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నెల్లూరు జిల్లా వెంకటగిరిలోని శ్రీప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ ప్రత్యేక అధికారి జి.వెంకటరామ్ తెలిపారు. పదో తరగతి లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై జూలై 1, 2023 నాటికి 15 నుంచి 23 సంవత్సరాల వయస్సు గల వారు ఈ కోర్సులో ప్రవేశానికి అర్హులని పేర్కొన్నారు. షెడ్యూల్డు కులాలు, తెగల అభ్యర్థులకు 25 సంవత్సరాల వరకు ప్రవేశానికి అనుమతిస్తారని తెలిపారు. ఎపిలోని వెంకటగిరిలో వున్న 53 సీట్లతో పాటు, తమిళనాడులోని సేలంలో 12, కర్ణాటకలోని గడగ్‌లో 4, ఒడిశాలోని బర్గర్‌లో వున్న 9 సీట్లు కలసి మొత్తం 78 సీట్లు అందుబాటులో వున్నట్లు పేర్కొన్నారు.

డిప్లొమా కోర్సులో లేటరల్ ఎంట్రీ కింద ఇంటర్ ఎంపిసి, ఇంటర్ ఒకేషనల్(టెక్స్‌టైల్స్), ఐటిఐ కోర్సుల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నేరుగా రెండో సంవత్సరంలోకి ప్రవేశం కల్పిస్తారని తెలిపారు. ఈ కోర్సులో 52 సీట్లలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తుల విక్రయాన్ని మే 17వ తేదీ నుంచి ప్రారంభించామని, జూన్ 26వ తేదీలోగా ఈ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఇతర సమాచారం వివరాల కోసం www.iihtvgr.com వెబ్‌సైట్‌ను సందర్శించాలని, 08625-295003 ఫోన్ నెంబరులో, 9399936873, 9866169908, 9010243054 మొబైల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

నేడు తోటపాలెంలో పలు ప్రాంతాలకు విద్యుత్తు అంతరాయం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలోని తోటపాలెం సబ్ స్టేషన్‌లో గురువారం 33/11కెవి కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్నందున ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ ఇఇ కృష్ణమూర్తి తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని 11కెవి బాలాజీ నగర్, 11 కెవి సెంట్రల్ బ్యాంకు ఫీడర్, 11 కెవి నాయుడు కాలనీ ఫీడర్, 11 కెవి బ్యాంకు కాలనీ ఫీడర్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులకు ఉదయం 7గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. తోటపాలెం సబ్ స్టేషన్ పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

రూ.18.71 కోట్లతో అభివృద్ధి పనులకు ఆమోదం

- **మహిళా పార్కు ప్రవేశానికి రూ.10 టికెట్ ధర**
- **కౌన్సిల్ సమావేశం నిర్ణయం**

సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ విజయలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రూ. 18.71 కోట్లతో నగరంలో వివిధ అభివృద్ధి పనులకు నగర కార్పొరేషన్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ప్రకాశం మహిళా పార్కును రూ.10 ప్రవేశ రుసుంతో నిర్వహణ చేపట్టాలని సభ్యులు నిర్ణయించారు. బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో పాలకవర్గ అత్యవసర సమావేశం మేయరు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగింది. 15 అంశాలతో కూడిన అజెండాకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. సహాయ కమిషనర్ పివివిడి ప్రసాదరావు సమావేశాన్ని ప్రారంభించగా ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్ ప్రతిపాదిత అంశాలను సమర్థిస్తూనే, అధికారులు మరింత చురుకైన పాత్రను పోషించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరారు. కోటి 60 లక్షల రూపాయలతో కెఎల్ పురంలో 500 కెఎల్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సమావేశం ఆమోదం తెలిపింది. రూ.80లక్షలతో ద్వారపూడి వద్ద గార్బేజ్ ట్రాన్స్‌ఫార్మర్ స్టేషన్ నిర్మించేందుకు, రూ.82 లక్షలతో బిసి కాలనీలో మంచినీటి సదుపాయం, ఇంటింటికి చెత్త బుట్టలు ఏర్పాటు చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మొత్తంగా రూ.18.71 కోట్లతో పలు అభివృద్ధి పనులు కు ఆమోదం తెలిపారు. సమావేశం అనంతరం మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నగర సుందరీకరణకు అధిక ప్రాధాన్యతని స్తున్నట్లు చెప్పారు. పచ్చదనాన్ని పెంచి పర్యావరణహితంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. నగరాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని కోరారు. ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ మాట్లాడుతూ తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టు నుండి నగరానికి 30ఏళ్ళ పాటు తాగునీటి పరిష్కారానికై అమృత్ పథకం కింద రూ.63 కోట్లు మంజూరు కావడానికి కోలగట్ల కృషి చేశారని తెలిపారు. ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా ఆకలితో అలమటించే వారికి ఉచిత భోజన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. త్వరలో కొత్తపేట నీళ్ళ ట్యాంకు వద్ద మరోఫుడ్ బ్యాంకు ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కోఆప్షన్ సభ్యులు ఆసపు వేణు మాట్లాడుతూ తమ డివిజన్ పరిధిలో ఉన్న మహిళా పార్క్ నిర్వహణకు 14 మందితో కమిటీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు కోలగట్ల శ్రావణి, రేవతి దేవి, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ఈదురు గాలులకు రేగుతున్న దుమ్ము

గాలి, వాన బీభత్సం

వర్షంతో సేద తీరిన ప్రజలు

ప్రజాశక్తి-బొబ్బిలి, విజయనగరం

జిల్లాలో పలుచోట్ల బుధవారం సాయంత్రం గాలీ వాన బీభత్సం సృష్టించాయి. దీంతో పలు చోట్ల మామిడి కాయలు నేల రాలడంతో రైతులు లబోదిబో మన్నారు. డెంకాడ, విజయనగరం, వేపాడ, ఎస్.కోట, రేగిడి, తదితర మండలాల్లో వర్షం కురిసింది. బొబ్బిలి పరిసర గ్రామీణ ప్రాంతాల్లో గాలి భీభత్సంగా వేయడంతో దుమ్ము, దూళి చేలరేగింది. దీంతో రాకపోకలకు వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈదురుగాలులతో పలుచోట్ల విద్యుత్తు స్తంభాలు వాలిపోగా, అధికారులు వెనువెంటనే వాటిని సరిచేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. వర్షంతో వాతావరణం చల్లబడి ప్రజలు సేద తీరారు. గాలులకు అరటి, మామిడి పంటలకు నష్టం వాటిల్లింది. జిల్లా కేంద్రంలో సుమారు గంటపాటు వర్షం కురిసింది. ఎండ తీవ్రత నేపథ్యంలో ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలకు వర్షం ఊరట నిచ్చింది.

నేల పాలైన మామిడి

వేపాడ : మండలంలో వర్షంతో పాటు ఈదురు గాలులకు చేతికి అందిన మామిడి పంట నేలపాలైంది. దీంతో పలువురు మామిడి తోటల రైతులు, యాజమానులు కింద పడిపోయిన పంటను ఏరుకునే పనిలో నిమగ్నమయ్యారు. తమకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతులు కోరుతున్నారు.

వంగర: మండలంలో వివిధ గ్రామాలలో గంట పాటు వర్షం కురిసింది. ఉక్క పోతతో అల్లాడిపోతున్న ప్రజలకు ఉపశమ నం లభించింది. ఖరీఫ్‌లో దున్నుకునే ందుకు ఉపయోగమని రైతులు చెబుతున్నారు.

స్నేహితురాలే చంపేసింది

- **ప్రియుడితో కలిసి హత్య. ఆర్థిక లావాదేవీలే కారణం**
- **విఒఎ హత్యకేసును ఛేదించిన పోలీసులు**

ప్రజాశక్తి - లక్కవరపుకోట

మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన గోకాడ మహేశ్వరి (28) ఈనెల 18న హత్యకు గురైన విషయం తెలిసిందే. గేదెలవానిపాలెం రహదారిలో గల చిలకవాని చెరువు వద్ద తుప్పలలో ఆమె మృతదేహం లభించడంతో పోలీసులు హత్యకేసుగా నమోదు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. ఎట్టకేలకు హత్య కేసును ఛేదించారు. హత్యకు పాల్పడిన నిందితులను బుధవారం మీడియా ముందు హాజరు పరిచారు. విజయనగరం డిఎస్‌పి ఆర్.గోవిందరావు తెలిపిన వివరాల ప్రకారం...

కల్లేపల్లి గ్రామ పంచాయతీలో గోకాడ మహేశ్వరి, గాడి చిన్నతల్లి ఇద్దరూ వెలుగు బుక్ కీపర్లుగా (విఒఎ) విధులు నిర్వహిస్తున్నారు. వీరిద్దరూ మంచి స్నేహితులు. చిన్నతల్లి తన విధినిర్వహణలో బ్యాంకు రుణాల లావాదేవీలకు సంబంధించి అక్రమాలకు పాల్పడింది. అంతేకాకుండా మహేశ్వరి వద్ద కొంత నగదును అప్పుగా తీసుకుంది. తనకు రావలసిన అప్పు విషయంలో వీరి మధ్య ఇటీవల మనస్పర్థలు తలెత్తాయి. ఇదిలా ఉండగా ఈనెల 17న బుక్ కీపర్లకు జిల్లా కేంద్రంలో రెండు రోజుల సమావేశాన్ని అధికారులు నిర్వహించారు. తాను చేసిన అక్రమాలను ఆ సమావేశంలో అధికారులకు చెబుతాదేమోనని భావించిన చిన్నతల్లి... మహేశ్వరిని చంపేందుకు తన ప్రియుడు డెంకాడ వాసుతో కలసి పన్నాగం పన్నింది. సమావేశానికి వెళ్తున్నామని నమ్మబలికి ప్రియుడి కారులో మహేశ్వరిని ఎక్కించుకుని భీమసింగ్ ఆర్ఒబి కింద రోడ్డు వద్దకు చేరుకున్నారు. కారు వెనుక సీటులో కూర్చున్న మహేశ్వరి చేతులను చిన్నతల్లి గట్టిగా పట్టుకోవడంతో ఆమె ప్రియుడు వాసు చున్నీని మహేశ్వరి పీకకు గట్టిగా బిగించాడు. దీంతో మహేశ్వరి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. హత్య జరిగిన అనంతరం అక్కడనుండి చిన్నతల్లి జిల్లా సమావేశానికి వెళ్లగా.. మహేశ్వరి మృతదేహాన్ని కారులో గేదెలవానిపాలెం రహదారిలో గల చిలకవాని చెరువు వద్దకు వాసు తీసుకొచ్చి తుప్పల్లో పడేశాడు. హత్య కేసును వివిధ కోణాలలో పోలీసులు విచారించడంతో భయభ్రాంతులకు గురైన హంతకులు దూర ప్రాంతాలకు పోయి జీవించాలనుకున్నారు. పోలీసుల నుండి వీరు తప్పించుకోవడానికి అదే గ్రామానికి చెందిన కోరాడ సాయికుమార్‌ను సాయం కోరడంతో వీరు ముగ్గురు గ్రామాన్ని విడిచి వెళ్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. గంగుబూడి ప్రాంతం వద్ద పోలీసులు ఈ ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించడంతో నేరాన్ని అంగీకరించారు. హంతకులిద్దరూ తెప్పించు కోవడానికి సహకరించిన సాయికుమార్‌ను ఎ3 ఛార్జి షీటులో చేర్చారు. ఈ హత్య కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్.కోట సిఐ ఎస్.సింహాద్రినాయుడు, ఎల్.కోట ఎస్ఐ ఎం.ముకుందరావు, కానిస్టేబుళ్ల ఎం.పోతురాజు, ఎ.రమేష్ కుమార్‌లను డిఎస్‌పి గోవిందరావుతో పాటు జిల్లా ఎస్‌పి ఎం.దీపిక అభినందించారు. సమావేశంలో వేపాడ ఎస్ఐ కె.రమేష్, ఎల్ కోట ఎఎస్ఐలు యువరాజు, గోవిందరావు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి గోవిందరావు; (వెనుక ముసుగులో ఉన్న నిందితులు)

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించండి

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.నాగమణి

ప్రజాశక్తి-విజయనగరం

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.నాగమణి అన్నారు. బుధవారం అయ్యన్నపేట చెంచుల కాలనీలో అంతర్జాతీయ తప్పిపోయిన పిల్లల రోజు సందర్భంగా జరిగిన న్యాయఅవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. బాల బాలికలతో పనులు చేయించ రాదన్నారు. మానవ అక్రమ రవాణా చేయరాదని, స్త్రీ పురుషులను ఒక చోటునుండి మరియొక చోటికి చట్టావ్యతిరేక కార్యకలాపాలైన బిక్షాటన, వ్యభిచారం వెట్టిచాకిరీ, పనులకు తరలించరాదని వివరించారు. అటువంటి పనులు చేసిన వారిని న్యాయస్థానం కఠినంగా శిక్షిస్తుందన్నారు. తహశీల్దార్ సిహెచ్ బంగార్రాజు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, పెద్దలు పనికి పోవాలని, బాల బాలికలకు ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను వినియోగించు కొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని కోరారు. వన్‌టౌన్ సిఐ ఎం.వెంకటరావు మాట్లాడుతూ పొరపాటున తల్లి దండ్రులు నుంచి తప్పిపోయిన బాలబాలికలను గుర్తించి వారికీ కౌన్సిలింగ్ ద్వారా వారి తల్లి దండ్రుల వద్దకు చేర్చుతామన్నారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎటి శ్రీనివాసులు మాట్లాడుతూ దుకాణాలు,షాపుల్లో చిన్నారులను పనిలో పెడితేచర్యలు తీసుకుంటామని తెలిపారు. డిప్యూటీ డిఇఒ వాసుదేవరావు, చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్ జి.హిమబిందు, కార్పొరేటర్ సైలాడ సత్యనారాయణ, ఎసిఎల్ ఎటి శ్రీనివాసులు, టౌన్‌ప్లానింగ్ అధికారి కె.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి నాగమణి

ఉపాధి సిబ్బంది తీరుపై ఆగ్రహం

ప్రజాశక్తి- వంగర

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది పనితీరుపై పలు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు మండిపడ్డారు. ఎంపిపి ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఆర్ఇజిఎస్‌కు సంబంధించిన చర్చలో మద్దువలస, రుషింగి, రాజుల గుమ్మడ గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ పేదవాళ్లకు సంబంధించి జాబ్ కార్డులు అడిగితే ఇవ్వటం లేదని, ఈ విషయాన్ని ఎన్నిసార్లు ఎపిఒ సంఘం నాయుడుకు తెలియజేసినప్పటికీ పట్టించుకోవటం లేదని మండిపడ్డారు. ఎంపిపి మాట్లాడుతూ ఈ సమస్య మరోసారి పునరావృతం కాకూడదన్నారు. దీనికి సంబంధించి ఏదైనా సమస్య ఉంటే రాతపూర్వకంగా దరఖాస్తును ఎంపిడిఒకు అందజేస్తే చర్యలు చేపడతామన్నారు. అంతకుముందు జరిగిన విద్యుత్ శాఖ చర్చలో ఎఇ వినయ్ కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల పనులకు సంబంధించి కాంట్రాక్టర్ జాప్యం చేయటం వల్ల విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. స్పందించిన ఎంపి బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్‌ను తొలగించాలని ఆదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్ చర్చలో జెఇ సూర్యనారాయణ మాట్లాడుతూ వివిధ గ్రామాలలో 18 వర్కులు మంజూరైనట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ ఏఏ గ్రామాలలో పనులు ఎంతమేర చేపట్టారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సాగునీటి కాలువలు రోడ్లు బాగు చేయాలని మగ్గూరు కొప్పర గీతనాపల్లి గ్రామాల ప్రతినిధులు సభ దృష్టికి తెచ్చారు. నిధులు ఉన్నప్పటికీ మద్దువలస ప్రాజెక్టు మరమ్మత్తులు పనులు ఎందుకు జాప్యం చేస్తున్నారని ఎమ్మెల్యే కంబాల జోగులు, ఎంపిపి ఉత్తరవెల్లి సురేష్ ముఖర్జీ డిఇ నర్మదా పట్నాయక్‌ను వివరణ ఇవ్వాలని పట్టు బట్టారు. పనులు చేపట్టకపోతే కొప్పర, కొండచాకరాపల్లి, గీతనాపల్లి గ్రామాలు ముంపునకు గురైతే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. ఒక నెల రోజుల్లో పనులు పూర్తి చేస్తామని డిఇ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, వైస్ ఎంపిపి కిమిడి ఉమామహేశ్వరరావు, నాయకులు కరణం సుదర్శనరావు, ఎంపిడిఒ వావిలపల్లి శ్రీనివాసరావు, పి కుమారి, పి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వంగర: ఉపాధి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న ఎంపి, ఎమ్మెల్యే, ఎంపిపి

తాగునీటి సమస్య లేకుండా చూడాలి

పూసపాటిరేగ : వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మహంతి కళ్యాణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ మరి కొన్ని నెలల్లోనే మండలంలో అన్ని గ్రామాలకు ఇంటింటి కుళాయిలు రానున్నాయని తెలిపారు. ఇప్పటికే పలు గ్రామాల్లో పనులు పూర్తి అయ్యాయని తాగునీరు కూడా ఇస్తున్నట్లు తెలిపారు. మత్స్య గ్రామాల్లో మరింత మెరుగైన తాగునీటి సదుపాయాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు తమ గ్రామాల్లోని గోడును వినిపించారు. సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు సన్నద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు. సమావేశం అనంతరం మూడో విడత వైయస్ఆర్ ఆసరా లబ్ధిదారుల బయోమెట్రిక్ విధానం, పోస్టర్ విడుదల చేశారు. అనంతరం సేవా రత్న, సేవా వజ్ర, సేవామిత్ర పొందిన వాలంటర్లను సన్మానించారు. సమావేశంలో జెడ్‌పిటిసి మహంతి సీతాలక్ష్మీ, వైస్ ఎంపిపిలు అల్లాడ రమేష్, ఎన్. సత్యనారాయణ రాజు, మండల పార్టీ అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, తహశీల్దార్ ఐ. భాస్కర్ రావు, ఎంపిడిఒ జి రామారావు, ఇతర అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

పూసపాటిరేగ: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

ఆర్ఓ ప్లాంట్ ప్రారంభం

డెంకాడ: మండలంలోని గునుపూరుపేటలో కీర్తిశేషులు బద్దుకొండ అప్పలనాయుడు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన బిల్డింగ్, ఆర్ఓ ప్లాంట్‌ను నెల్లిమర్ల ఎమ్మెల్యే బద్దుకొండ అప్పలనాయుడు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వెంకటవాసుదేవరావు, జెడ్‌పిటిసి బడుకొండ లక్ష్మి, సర్పంచ్ పైల ముత్యాలరావు, వైస్ సర్పంచ్ బద్దుకొండ చిన్న, ఎంపిటిసి పైల రమాదేవి, నాయకులు రామ్ నాయుడు, పైడ్రాజు రోటరీ క్లబ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

బొబ్బిలి: ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ శాఖాధికారి విటి రామారావు అన్నారు. పట్టణంలో బుధవారం డీలర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విక్రయించాలన్నారు. అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవన్నారు. ఈ-పంట నమోదు, వైయస్ఆర్ రైతు భరోసా, పిఎం కిసాన్, యంత్ర సేవ, ఎరువులు, విత్తనాలు, పురుగు మందులపై రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యాలయ ఎడిఎ అన్నపూర్ణ, బొబ్బిలి ఎడిఎ ఎం.శ్యామసుందర్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు రెడ్ క్రాస్ వితరణ

రేగిడి: మండలంలోని ఉణుకూరు గ్రామపంచాయతీ పరిధి పోరాం గ్రామ అగ్ని ప్రమాద బాధితులకు బుధవారం శ్రీకాకుళం రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రూ.5వేలు విలువ గల వంట పాత్రల కిట్లు అందించారు. వ్యవసాయ మండలి జిల్లా ఛైర్మన్, సర్పంచ్ గేదెల వెంకటేశ్వరరావు, తహశీల్దార్ టి. కళ్యాణ చక్రవర్తి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తులకు రెడ్ క్రాస్ సొసైటీ బాధితులను ఆదుకోవడం సంతోషంగా ఉందన్నారు. వీరితోపాటు ఆర్‌ఎస్‌డిటి శ్రీనివాసరావు, రామకృష్ణ, విఆర్ఒ సత్యనారాయణ, గోపాల్, రెడ్ క్రాస్ సొసైటీ జాతీయ అవార్డు గ్రహీత పెంకి చైతన్యకుమార్, సిఐటియు రాజాం కార్యదర్శి పోరెడ్డి విశ్వనాథం ఉన్నారు.

పాలిసెట్‌లో 'సైన్ ఆంధ్ర' విజయభేరి

విజయనగరం: జిల్లాలో జరిగిన పాలిసెట్ పరీక్షల్లో సైన్ ఆంధ్ర విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులు సాధించి విజయభేరి మోగించారు. సైన్ ఆంధ్రలో చదివిన వై.మదన్‌మోహన్ స్టేట్ ర్యాంకు 752 సాధించగా, జి. శశికుమార్ 2503 ర్యాంకు సాధించారు. వీరితో పాటు జిల్లా స్థాయిలో ఎం. వెంకటేష్, జి. శివ, ఎం. మానస ర్యాంకులు సాధించారు. వీరిని సైన్ ఆంధ్ర కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఆవాల రమణ బుధవారం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

మధన్‌మోహన్

రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

బొబ్బిలి: బొబ్బిలి మున్సిపల్ పరిధిలో ఉన్న బలిజిపేట రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని సామాజిక కార్యకర్త, జిల్లా రైతు సంక్షేమ శాఖ అధ్యక్షులు వేమిరెడ్డి లక్ష్మి నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు బొబ్బిలిలో బుధవారం ఆయన ఆధ్వర్యంలో ప్రజా సంఘాలు నిరసన తెలిపాయి. అర కిలోమీటరు రోడ్డు పని మాత్రమే మిగిలి ఉందని దాన్ని చేసేందుకు తాత్సారం చేస్తున్నారని చెప్పారు. ఫలితంగా ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంబార్కి తిరుపతిరావు, శాంతారావు, ఎల్లాపు బలరాం, కూరిమనాయుడు, అప్పలనాయుడు, గోపాలం తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం దృష్టికి ప్రజాభిప్రాయాలు

గజపతినగరం: పార్టీ అధిష్టానం దృష్టికి ప్రజాభిప్రాయాలు తీసుకెళతామని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి కెఎ నాయుడు అన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని 70 వేల ఇళ్లలో టిడిపి క్లస్టర్, యూనిట్, భూత్ ఇన్చార్జులు ప్రజాభిప్రాయాలు సేకరించారని వాటిని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పట్ల అన్ని రంగాల ప్రజల్లోనూ తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని, విద్యా ప్రమాణాలు పడిపోయాయని, ఉపాధి లేక యువత చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని, గంజాయి రాజ్యమేలుతుందని, మద్యం నిషేధం చేయకపోగా పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు పుట్టుకొచ్చి మద్యం ఏరులై పారుతోందని ఆరోపించారు. నకిలీ మద్యంతో ప్రజల అనారోగ్యం పాలవుతున్నారని, సంక్షేమం అరకొరగా ఉందని, కనీసం మౌలిక వస్తువులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. అనంతరం ప్రజాభిప్రాయాలను తీసుకెళ్లే వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నగరంలో సినిమా షూటింగ్ సందడి

విజయనగరం టౌన్: చలనచిత్ర నటులు సంపూర్ణనేష్ బాబు, అంతార జంటగా నటిస్తున్న చిత్రం షూటింగ్ బుధవారం విజయనగరంలో జరిగింది. ఒక మాతృమూర్తి విషాధ జీవిత సంఘటన నేపథ్యంతో రూపొందించబడిన కథతో ప్రముఖ చిత్ర దర్శకులు పంపాన వెంకట్ దర్శకత్వంలో ప్రొడక్షన్ నెంబర్ చిత్రంగా నిర్మాత రాజ్ కుమార్ ఆధ్వర్యాన జరిగింది. సెంటిమెంట్.. మెలోడి... వివిధ అంశాలతో కూడుకున్న ఈ చిత్రంలో ఐదు పాటలు ప్రేక్షకులను అలరించనున్నాయి. ఈ చిత్రీకరణలో హిరోహీరోయిన్లతోపాటు పట్టణానికి చెందిన కొందరు కళాకారులు కూడా పాల్గొన్నారు. విజయనగరంలోని ఒక కేఫ్, ఒక ఆసుపత్రి, ఒక కళాశాలలో చిత్రీకరణ జరిగింది. స్థానిక ప్రముఖులు దాట్ల చిట్టిరాజు (దాసన్నపేట) యజమాని పాత్రలో నటించారు. రాజా సాగి సత్యనారాయణరాజు, (త్వరలో విడు దల కాబోతున్న ఒక్కడే వీరుడు అల్లూరి సీతారాయరాజు చిత్రనిర్మాత), ఎం.విజయభాస్కర్ (జర్నలిస్ట్) వైద్యులుగా, దంతులూరి సుధాకర్‌రాజు విలన్‌గా, ఎస్ఐ పాత్రలో అల్లూరి శివవర్మ నటించారు. త్వరలో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

డ్రైవర్లకు కనీస వేతనం చెల్లించాలి

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛసంకల్ప పథకంలో ఏర్పాటుచేసిన క్లాప్ వెహికల్స్ డ్రైవర్లకు కనీస వేతనం చెల్లించాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్, నాయకులు రంగరాజు డిమాండ్ చేశారు. క్లాప్ వెహికల్ డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి బుధవారం ఎపి స్వచ్ఛాంధ్ర క్లాప్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షుడు పొడుగు రామకృష్ణ ఆధ్వర్యాన ఇన్‌ఛార్జి కమిషనర్‌కు, హెల్ ఆఫీసర్‌కు వినతులు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రైవర్లకు రూ.12,500 వేతనం ఇస్తుంటే మధ్యలో ఉన్న కాంట్రాక్టర్ కొంత మింగేసి, రూ.10వేలు మాత్రమే ఇస్తున్నారని తెలిపారు. కార్మికులు పోరాట ఫలితంగా డ్రైవర్లకు రూ. 18,500 కనీస వేతనాల జీవో 7 సాధించుకుంటే ఆ విషయం పై నోరుమెదపడం లేదేందుకని ప్రశ్నించారు. వెంటనే కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- విజయనగరం టౌన్

పేద విద్యార్థి మీసాల కావ్యకు చదువు నిమిత్తం తూర్పు కాపు సామాజిక వేదిక భవనంలో బుధవారం ఆ సంఘం నాయకులు రూ.10వేలు అందజేశారు. అంతేకాకుండా అక్కడికి హాజరైన వారంతా కలిసి ఫోన్ పే ద్వారా సుమారు లక్ష ఐదు వేలు రూపాయలు ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు రొంగలి రామారావు మాట్లాడుతూ కావ్య చదువు మధ్యలో ఆగిపోకుండా ఉండాలనే ఆలోచనతో సహాయ సహకారాలు అందించామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు అంబళ్ల అప్పలనాయుడు, ముఖ్య సలహాదారు పిన్నింటి సూర్యనారాయణ, లీగల్ అడ్వైజర్ చందక చిన్ని ప్రభాకర్, ట్రెజరర్ తట్టికాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మజ్జి అప్పారావు, రాష్ట్ర కార్యదర్శి మంత్రి రమణమూర్తి, ప్రధాన కార్యదర్శి ముదిలి నాగభూషణరావు పాల్గొన్నారు.

విద్యార్థికి సత్కారం

ప్రజాశక్తి- విజయనగరం

ఇటీవల పదో తరగతి ఫలితాల్లో 575 మార్కులు సాధించిన అలుగోలు ప్రభుత్వ బిసి వసతి గృహం విద్యార్థి బుధవారం తుమ్మల పల్లి కాలక్షేత్రం విజయవాడ లో రాష్ట్ర స్థాయిలో పదవతరగతి లో ప్రతిభ కనబర్చిన విజయనగరం జిల్లా అలుగోలు ప్రభుత్వ బాలుర బీసీ వసతి గహం విద్యార్థి చందక మన్మధరావును బుధవారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యాన సన్మానించారు. ఆశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ప్రిన్సిపల్ సెక్రటరీ అనంతరాములు, వెల్ఫేర్ డైరెక్టర్ అర్జునరావు, డిబిసిడబ్ల్యుఒ ఎం.యశోధనరావు, ఎబిసిడబ్ల్యుఒ బివి రమణ, హెచ్‌డబ్ల్యుఒ కన్నంనాయుడు, విద్యార్థి తండ్రి స్వామినాయుడు పాల్గొన్నారు.

వాలంటీర్ వ్యవస్థ దేశానికే తలమానికం

ప్రజాశక్తి - కొత్తవలస

రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థ దేశానికే తలమానికమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. బుధవారం దేశపాత్రుపాలెం గ్రామ సచివాలయంలో ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ అధ్యక్షతన వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశపాత్రునిపాలెం, మంగళపాలెం, చింతలపాలెం గ్రామ సచివాలయాలకు చెందిన వాలంటీర్ల సేవలకు పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్ల వ్యవస్థ వైపు దేశం మొత్తం చూడటం మనందరికీ గర్వకారణ మన్నారు. వివక్ష, లంచం, అవినీతిలకు తావులేకుండా, కులమత రాజకీయాలు పట్టించుకోకుండా ఒక వ్యవస్థ కోసం మన ముఖ్యమంత్రి కల గన్నారని, వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఆ కల సాకారమైందని అన్నారు. తాము ఎంత సేవ చేస్తున్నామో చూసుకొని పేదల కళ్లలో సంతోషాన్ని, సంతృప్తిని చూడటానికి వాలంటీర్లు కష్టపడుతున్నారని అన్నారు. అనంతరం, ఉత్తమ సేవలందించి సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర అవార్డు పొందిన గ్రామ వాలంటీర్లకు సాలువాలతో సత్కరించి, సర్టిఫికేట్లు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ పర్సన్ ఇంఛార్జి గొరపల్లి శివ, సర్పంచులు దళాయి లక్ష్మి, అయితంశెట్టి దుర్గ, ఎంపిటిసి అయితంశెట్టి నాగమణి, నాయకులు అప్పారావు, రమణ, భీష్మ, నారాయణ, అప్పల రాజు, అనిల్, అయితంశెట్టి శ్రీనివాస్, ఎంపిడిఒ పద్మజ, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, పాల్గొన్నారు.



కొత్తవలస: వాలంటీర్లను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట: వాలంటరీ వ్యవస్థ ద్వారానే జగన్మోహన్ రెడ్డి కల సహకారమైందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. మండలంలోని ధర్మవరం, మామిడిపల్లి, వేములాపల్లి వాలంటీర్లకు పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సండి సోమేశ్వరరావు, జెడ్‌పిటిసి మమ్ములూరి వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు, మామిడిపల్లి సర్పంచ్ చిట్టిపోలు మంగ, వేములాపల్లి సర్పంచ్ సూర్యనారాయణ, మామిడిపల్లి మాజీ సర్పంచ్ రమణ, ధర్మవరం స్కూల్ కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, నాయకులు కృష్ణ, గంగేష్, అప్పారావు, తిమిడి సతీష్, మండల పరిషత్ కార్యాలయ పర్యవేక్షకులు శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

డెంకాడ : వాలంటీర్ల సేవలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని మోపాడ సచివాలయం పరిధిలోని కొండరాజుపేటలో బుధవారం వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వాలంటీ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. అనంతరం సచివాలయ పరిధిలో పనిచేస్తున్న పలువురు వాలంటీర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం అదే గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు అందే తీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్ము నాయుడు, ఎంపిడిఒ డిడి స్వరూప రాణి, తహశీల్దార్ పి. ఆదిలక్ష్మి, సర్పంచ్ సరగడ బంగారు రెడ్డి, మోపాడ సర్పంచ్ బడ్డుకొండ రమేష్ నాయుడు, నాయకులు వెంకట్ రెడ్డి, రామ నాయుడు, జిఎస్ఎన్, పలువురు ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

'నా తప్పేమీ లేదు'

రేగిడి: అంబాడ వెంకటాపురం గ్రామపంచాయతీ నిధులలో తాను పని చేసిన మూడు నెలల కాలంలో ఎటువంటి తప్పు చేయలేదని పూర్వ కార్యదర్శి జ్యోతిర్మయి ప్రజాశక్తికి తెలిపారు. ప్రజాశక్తిలో సర్పంచ్ పై కార్యదర్శులు బురిడీ అనే వార్తను చూసి ఆమె స్పందించారు. 2018 మార్చి 7 నుంచి 2018 జూన్ 14 వరకు మూడు నెలల ఏడు రోజులు పని చేసినట్లు తెలిపారు. ఈ పని కాలంలో 14వ ఆర్థిక సంఘం నిధులతో గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం అంబాసిడర్లకు జీతభత్యాలు, చెత్త నుండి సంపద సృష్టి కేంద్రం ఏర్పాటు, పారిశుధ్యం మెరుగు వంటి పనులు మాత్రమే చేసినట్లు తెలిపారు. ప్రొసీడింగ్ ప్రాప్తికి వీటికి సంబంధించి సర్పంచ్ చుక్క వెంకట్ నాయుడు తమ్ముడు వేణు నాయుడు పేరు మీద నిధులు వారి ఖాతాలకు జమ చేసామన్నారు. మరే ఇతర పనులు చేయలేదని స్పష్టం చేశారు. నిధులు డ్రాలో తనపై వచ్చిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. అన్ని పనులూ ఎం బుక్ ప్రాప్తికి రికార్డుల ప్రకారమే లావాదేవీలు జరగయని తెలిపారు. నిధులు డ్రాలో ఎటువంటి తప్పు చేయలేదని, అధికారులు, మండల నాయకుల సమక్షంలో ఎప్పుడైనా నిధులు లావాదేవీల చర్చకి సిద్ధమని అన్నారు.

ఇచ్చిన హామీలు అమలు

నెల్లిమర్ల: ఇచ్చిన హామీలన్ని వైసిపి ప్రభుత్వం అమలు చేస్తుందని జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు అన్నారు. బుధవారం కొండ వెలగాడలో వైఎస్ ఆసరా కింద 63 సంఘాలకు గాను రూ. 34.64 లక్షల మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ తమది మహిళా పక్షపాతి ప్రభుత్వంమని, మేనిఫెస్టోలో పేర్కొన్న 99శాతం హామీలను నెరవేర్చిందని కొనియాడారు. ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి సువ్వాడ అప్పలనాయుడు, పంచాయతి కార్యదర్శి యర్ర రమణ, విఒఎ అట్టాడ దుర్గ, డ్వాక్రా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు రావాడకు ఎమ్మెల్యే

భోగాపురం : మండలంలోని రావాడ గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైసిపి మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ముఖ్య అతిథిగా పాల్గొంటారని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తిస్థాయి సమాచారంతో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

వేసవి శిక్షణ శిబిరం పరిశీలన

ప్రజాశక్తి- శృంగవరపుకోట:

పట్టణంలోని కేంబ్రిడ్జి నారాయణ పాఠశాలలో జరుగుతున్న వేసవి బ్యాడ్మింటన్ శిక్షణ శిబిరాన్ని బుధవారం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పరిశీలించారు. శిక్షణ పొందుతున్న 94 మంది క్రీడాకారులకు కోచింగ్ ఇస్తున్న తీరును వారికి అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దారుడ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని కేరళలో క్రీడల కోటాలో ఉద్యోగాలు ఉన్నత చదువులకు ఈ సర్టిఫికెట్స్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఇప్పటికీ 17 సంవత్సరాల నుండి ఎంతోమంది భావి భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులను తయారు చేస్తున్న ద్రోణాచార్యుడు లాంటి శ్రీరాములు మాస్టారు పట్టణానికి చెందిన వ్యక్తి కావడం మన అందరి అదృష్టం అని కొనియాడారు. ఇదే పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరం ద్వారా శ్రీరాములు వద్ద శిక్షణ పొందిన కొనిదం ప్రీతి అంతర్జాతీయ స్థాయిలో రాణించి నేడు క్రీడాకోటాలో రైల్వేస్‌లో ఉద్యోగం సాధించిందని గుర్తు చేశారు. అనంతరం చీఫ్ కోచ్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరం ఈనెల 31వ తేదీతో ముగుస్తుందని, ఈ నెల రోజులు నేర్చుకున్న క్రీడా కౌశలాలను టోర్నమెంట్ రూపంలో ఈ నెల 25వ తేదీ నుండి నిర్వహిస్తామని గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను బహుకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్‌వి సత్యశేఖర్, ఏఎస్ వెంకట్రావు, మల్లా రామకృష్ణ, ఆనల రమేష్, స్నేహ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి మంధా సుబ్బారావు, పిఆర్ షటిల్ కోర్ట్ సభ్యులు విన్నకోట మురళి, రేగలబంద అప్పారావు, కొమ్మజు శ్రీను, పాలకుర్తి శివ, మోపాడ శ్రీనివాసరావు, కోచ్‌లు మహమ్మద్ అస్లాం, కొణతాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌కోట: క్రీడాకారులకు పాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ

డాన్స్ శిక్షణ తరగతులు వినియోగించుకోవాలి

బొబ్బిలి: యంగ్ మెన్స్ హ్యాపీ ఆధ్వర్యంలో ఆనందోబ్రహ్మ క్రియేటివ్ డాన్స్ అకాడమీ నిర్వహిస్తున్న వేసవి డాన్స్ శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళా భారతి ప్రధాన కార్యదర్శి నంబియార్ వేణుగోపాలరావు అన్నారు. బుధవారం కళాభారతి ఆడిటోరియం మేడపైన గల కళావేదిక ఆవరణలో గత 20 రోజులుగా నిర్వహిస్తున్న డాన్స్ శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ శారీరిక, మానసిక వికాసం, సృజనాత్మకత పెంచుకోవడానికి డాన్స్ క్లాసులు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఇక్కడ నేర్చుకున్న విద్యార్థులకు ప్రతినెలా ఆనందోబ్రహ్మ ప్రదర్శనల్లో భాగస్వామ్యం కల్పించాలని కోరారు. చదువులో రాణించాలంటే లలిత కళలు పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. బొబ్బిలి పట్టణంలో మొట్ట మొదటిసారిగా ప్రారంభించబడిన డాన్స్ అకాడమీ విద్యార్థుల ప్రదర్శన కోసం కళాభారతి కార్యవర్గం అన్ని విధాల సహకారం అందిస్తుందని తెలియజేశారు. వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్న అధ్యక్షుడు విజయ మోహన్ రావు, డాన్స్ మాస్టర్ కరుణకుమార్ ను అభినందించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- శృంగవరపుకోట

మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం ఎమ్మెల్సీ ఇందుకూరు రఘురాజు శంకుస్థాపన చేశారు. ముందుగా మండలంలోని తిమిడి గ్రామం గంగిరెడ్ల కోలనీలో ఆవాల అప్పన్న ఇంటివద్ద నుండి బొడ్డు అప్పన్న ఇంటివద్ద వరకు గ్రామ పంచాయితీ సాధారణ నిధులు రూ.2.లక్షలతో సిసి రోడ్డు, కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వశి గ్రామంలో రూ.2లక్షలతో చేపట్టబోయే సిసి రోడ్డు, కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సండి సోమేశ్వరరావు, జెడ్‌పిటిసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు, తిమిడి సర్పంచ్ వబ్బిన త్రినాదమ్మ, తిమిడి ఎంపిటిసి పడాల ధర్మారావు, తిమిడి వైస్ సర్పంచ్ బర్ల స్వామినాయుడు, వార్డు సభ్యులు పాపాల జగన్నాధం, వబ్బిన కాటమయ్య, ఆవాల చిన్నయ్య, నాయకులు సతీష్, వశి వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

బస్ షెల్టర్ నిర్మాణానికి భూమి పూజ

వంగర : స్థానిక మండల పరిషత్తు సముదాయం ఎదురుగా ఉన్న ఆర్అండ్‌బి రోడ్డు పక్కన బస్సు షెల్టర్ నిర్మించేందుకు ఎంపిపి ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ బుధవారం కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి గ్రాంట్ నుంచి రూ.4.95 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. ప్రజలకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కొప్పర వైసిపి నాయకులు బొక్కల వెంకట అప్పలనాయుడు, కిమిడి సన్యాసినాయుడు, కనగల భారతి, దేవకవాడ దుర్గప్పలనాయుడు పాల్గొన్నారు.

వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

గజపతినగరం : స్థానిక వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలో గల విఎఎ, విహెచ్ఎలకు బిందు తుంపర సేద్యం కార్యాచరణ పై గజపతినగరం-2 ఆర్‌బికెలో బుధవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఉద్యాన శాఖ అధికారి ఎ.రాజశేఖరం అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి శైలజ, ఎపి ఎంఐపి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ బిందు సేద్యం పరికరాలను చిన్నా, సన్నకారు రైతులకు 90శాతం రాయితీతో, ఐదెకరాలు దాటిన రైతులకు 50శాతం రాయితీతో ఇస్తామన్నారు. రైతులకు రిజిస్ట్రేషన్ చేయించడం పై అవగాహన కల్పించారు. ప్రభుత్వం నుంచి ఆమోదం పొందిన నాలుగు కంపెనీలలో ఏ పరికరం అయినా వారు కోరుకోవచ్చని అన్నారు. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో మామిడి, జామి, బొప్పాయి, కోకో, జీడి మామిడి, అరటి, కూరగాయలు విస్తరణ పంటలపై ఆసక్తి కలిగిన రైతులను గుర్తించి వారి నుండి దరఖాస్తులను సేకరించాలని అన్నారు. ఆయిల్ ఫామ్‌కి సంబంధించి 197 చొప్పున ఎకరాకు 57 మొక్కలు ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ కె.మహారాజన్, నాలుగు మండలాల వ్యవసాయ అధికారులు, ఎపిఎంఐపి ఇంజనీరింగ్ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి

ప్రజాశక్తి - బొబ్బిలి రూరల్

పిల్లలను గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నారాయణప్పవలస పాఠశాల ప్రధానోపాధ్యాయులు జెసి రాజు తల్లితండ్రులను కోరారు. బుధవారం ఆయన ఉపాధ్యాయులతో పాటు గ్రామంలో బడి ఈడు గలిగిన పిల్లల తల్లిదండ్రుల గృహాలకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు అందిస్తున్న తోడ్పాటు తల్లితండ్రులకు వివరించి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి 6,7,8, విద్యార్థులకు సిబిఎస్ఈ పాఠ్యాంశాలను అమలు చేస్తున్నామని, డిజిటల్ విద్యావిధానం అమలు చేస్తున్నామని తద్వారా పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లి అక్కడ 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నలుగురు విద్యార్థులకు పాఠశాలలో ప్రవేశం కల్పించారు. పాఠశాల పునఃప్రారంభం నాటికి జగనన్న విద్యా కానుకలు విద్యార్థులకు అందిస్తామని తెలియచేసారు. ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు భానుప్రకాశ్, మురళి, రామచంద్ర రావు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న హెచ్‌ఎం జెసి రాజు

గురుకుల ప్రిన్సిపల్‌కు సన్మానం

బొబ్బిలిరూరల్ : మండలంలోని కారాడ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ గునుపూరు పురషాదినిని రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి వేణుగోపాలకృష్ణ బుధవారం విజయవాడలో సత్కరించారు. పదో తరగతి ఫలితాలలో శతశాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను సత్కరించారు. ఈ కార్యరకమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ అనంత రాములు, బిసి సంక్షేమ డైరెక్టర్ అర్జునరావు, కార్యదర్శి కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

ఆగని మట్టి తవ్వకాలు

వేపాడ : మండలంలో ఏ విధమైన అనుమతులూ లేకుండా మట్టి తవ్వకాలు దర్జాగా సాగిపోతున్నాయి. చెరువు కనిపిస్తే చాలు పగలు, రాత్రి అనిచూడకుండా మట్టిని తవ్వి తరించేస్తున్నారు. మండలంలోని బికెనాయుడుపేట, డిఆర్‌పేట, వేపాడ, వల్లంపూడి, అరిగి పాలెం, సోంపురం, బాణాది, పాటూరు ప్రాంతాల్లో మట్టి తవ్వకాలు అధికంగా జరుగుతున్నాయి.

చిన పూతికవలసలో అగ్నిప్రమాదం

మెరకముడిదాం : మండలంలో చినపూతికవలసలో బుధవారం సాయంత్రం జరిగిన అగ్ని ప్రమాదంలో ఆరు పూరిల్లు కాలి బూడిదయ్యాయి. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన కలిగి లక్షుం నాయుడు, కలిగి అప్పన్న, సామాధుల శివరాం, కలిగి రమణ, గురాన ఉగాధమ్మ, గురం సూరీడమ్మలకు చెందిన పూరిల్లు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనలో బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. ఇంఛార్జి తహశీల్దార్ గిరిధర్ ఆస్తి నష్టం అంచనా వేస్తున్నారు.

దాడి కేసులో ఒకరు అరెస్టు

రేగిడి: మండలంలోని సంకిలి షుగర్ కర్మాగారంలో ఈనెల 21న జరిగిన కత్తితో దాడిలో నిందుతుడు జమ్ము లక్ష్మీనారాయణను పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబందించిన వివరాలను రాజాం రూరల్ సిఐ ఉపేంద్ర తన కార్యాలయంలో బుధవారం వెల్లడించారు. రేగిడి మండలం సంకిలి గ్రామ సుగర్స్ కర్మాగారం వద్ద ఈనెల 21న అదే గ్రామానికి చెందిన కర్రి రమణను పాలకొండకు చెందిన తిరుమల కనస్ట్రక్సన్ సూపర్‌వైజర్ జమ్ము లక్ష్మీనారాయణ దాడి చేశాడు. అతన్ని బూరాడ జంక్షన్ వద్ద ఎస్ఐ ఈ. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేశాం. వీరి మధ్య రూ.4.70లక్షలు ఆర్థిక లావాదేవులు ఉన్న కారణంగా రమణ ప్రతిరోజు అడిగినందుకు అది లక్ష్మీనారాయణ భరించలేక మానసిక ఒత్తిడితో కత్తితో దాడికి పాల్పడ్డాడు. లక్ష్మీనారాయణను రాజాం కోర్టుకు తరలించామని, జూన్ 6 వరకు రిమాండ్ విధించారని సిఐ తెలిపారు. ఈ సమావేశంలో రేగిడి ఎస్ఐ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది శివ ఉన్నారు.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT GAJAPATINAGARAM
O.S.No.154 / 2022

Between:
Gorle Ramachandra Rao
Gorle Jagadeswara Rao ... Plaintiffs
And:
Bora Laxman, S/o. Late Ramu, R/o. Pedamanapuram Village, Dattirajeru (M), Vizianagaram Dist-535580
Bora Bullayya S/o. Late Pothu R/o. Pedamanapuram Village, Dattirajeru (M), Vizianagaram Dist-535580
Bora Srinu, S/o. Yellanna, Hindu, R/o. Pedamanapuram Village, Dattirajeru (M), Vizianagaram Dist-535580
Bora Pydiraju, S/o. Yellanna, R/o. Pedamanapuram Village, Dattirajeru (M), Vizianagaram Dist-535580
... Defendants No. 5, 11, 14, 15

NOTICE

Please take notice that the above named plaintiffs has filed the suit for injunction against you and the same is stand posted to **13-06-2023 to 10-30 A.M**. for your appearance, on that day you are hereby personally or through your advcoate have to attend before the Honourable Court at 10-30 A.M. failing which the matter will be heard and deteremined in your absence as exparte as per law.

MD.SHAREEF
Advocate,
Visakhapatnam
Cell : 9985753810